www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 4 జూన్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సచివాలయంలో కమిషనర్ తనిఖీ

నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 7/1, 7/2, 7/3 అరుణాచలం వీధి, రైతుబజార్ రోడ్, జయప్రకాష్ వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. 7/1 సచివాల యంలో రికార్డులు సరిగా మెయింటైన్ చేయని కారణంగా అడ్మిన్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేయమని అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్

విద్యుత్ బిల్లుల సెగలు..!

తీవ్రమైన ఎండలు..వేడి సెగలతో అల్లాడుతోన్న జనాలకు విద్యుత్ బిల్లులు మరింత సెగ పెడు తున్నాయి. సాధారణ వినియోగదారుల తోపాటు, మధ్య తరగతి ప్రజలపై భారీగా విద్యుత్ ఛార్జీల బాదుడు సాగింది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో జనం ఇళ్లలో ఫ్యాన్లు లేకుండా ఉండలేక పోతున్నారు. ఇదే సమయంలో సాధారణ, మధ్య తరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఏసిలు వినియోగిస్తున్నారు. అప్పుడు కాస్త చల్లగా ఉన్నప్పటికి విద్యుత్ బిల్లులు వేలకు వేలు చేతిలో పెట్టడంతో అల్లాడిపోతున్నారు.

- ◆ఓవైపు ఎండలు..మరో వైపు ఏసిలు
- ◆అదనపు ఛార్జీల పేరుతో బాదుడు
- ◆లబోదిబో అంటున్న వినియోగదారులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్ వినియోగదారులపై ఛార్జీలతో బాదుతున్నారు. జిల్లా వ్యాపితంగా 8.5 లక్షల గృహ వినియోగదారులు, 96 వేల వ్యవసాయ కనెక్షన్లు, 25 వేల వరకు కమర్షియల్ వినియోగదారులున్నారు. సాధారణ రోజుల్లో సాధారణ, వినియోగదారులకు ఒక కుటుంబానికి కేవలం రూ.500 నుంచి వెయ్యి రూపాయల వరకు బిల్లులు వచ్చేవి. ఉద్యోగస్తులు, వ్యాపారాలకు కనీసం రెండు వేల వరకు బిల్లులు వచ్చేవి. కమర్షియల్ వినియోగదారులకు కాస్త ఎక్కువ వచ్చింది. మేలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగాయి. వడగాల్పులు రావడంతో జనం తట్టుకోలేకపోయారు. గ్రామాల్లో సైతం ఇళ్లలో ఫ్యాన్లు ఎప్పుడు తిరిగే పరిస్థితులు వచ్చాయి. గతంలో చెట్ల కింద ఉండే జనం ఇళ్ల వదిలి బయటకు రాలేదు. పట్టణ ప్రాంతాల్లో సాధారణ, మధ్యతరగతి ప్రజలు సైతం ఎండలకు బయటపడి ఏసిలు కొనుగోలు చేశారు. రాత్రి, పగలు సెగలు ఉండడంతో ఏసిలు వాడకం ఎక్కువయ్యాయి. విద్యుత్ వినియోగం ఎక్కువ కావడంతో కొన్ని ప్రాంతాల్లో కరెంట్ వైర్లు కట్ కావడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలి పోవడం జరిగింది. ఇటీవల కాలంలో నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా విద్యుత్‌కు అంతరాయం కలుగుతోంది. శుక్రవారం ఆపోలో ఆసుపత్రి ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ పేలి పోయింది. ఇటీవల పడారుపల్లి, సుందరయ్య కాలనీ, భక్తవత్సల నగర్ ప్రాంతాల్లో తరచూ ఇబ్బందులు వస్తున్నాయి. గత నెల 30 వతేది రాత్రి 12 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి 1వతేది ఉదయం 7 గంటలకు ఇచ్చారు. ఈ ప్రాంతంలో ప్రజలు రాత్రంత జాగారం చేశారు. ఇదే ప్రాంతంలో విద్యుత్ వైపు తెగిపోవడంతో మూడు,నాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇలా అనేక ప్రాంతాల్లో జరుగుతోంది. లోడ్ ఎక్కువ కావడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. మేలో బిల్లులు జూన్1 నుండి వినియోగదారులకు అందజేస్తున్నారు. విద్యుత్ బిల్లులు చూస్తున్న జనం గగ్గోలు పెడుతున్నారు. వేలకు వేలు బిల్లులు చేతుల్లో పెడుతున్నారు.

భారీగా బిల్లుల బాదుడు..!

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై భారీగా ఛార్జీలు మోపుతుంది. ఏప్రిల్‌లో భక్తవత్సలనగర్ ప్రాంతంలో ఓ ఆటో కార్మికుని మార్చి బిల్లు 377 వచ్చింది. మేలో రూ.3357 బిల్లులు చేతిలో పెట్టారు. మరో ప్రాంతంలో ఏప్రిల్‌లో రూ.2500 బిల్లు రాక, మే బిల్లు రూ.5157 బిల్లు విచ్చింది. ఇది చిన్న చిన్న పనులు చేసుకొని జీవించేవారివి. ఇటీవల కాలంలో ఎండలతో ఏసిలు వినియోగిస్తుండడంతో అధిక బిల్లులు వచ్చాయి. విద్యుత్ రంగ సంస్థ సాధారణ బిల్లులకు అదనంగా భారీగా ఛార్జీలు పెంచింది. ఒక సాధారణ వ్యక్తి ఇలా బిల్లులు వచ్చింది. బిల్డ్ యూనిల్ 613, సరాసరి యూనిట్ 352, వినియోగపు కనీస ఛార్జీలు రూ.4625, స్థిర ఛార్జీలు రూ 10, కస్టమర్ ఛార్జీలు రూ.55, విద్యుత్ సుంకం రూ.36, ఎఫ్‌పిపిసిఎ (2022-23) రూ.115, ఎఫ్‌పిపిసిఎ (2023-24) రూ. 200, ఆలస్యం ఛార్జీ రూ.25, ట్రాఫ్ ఆఫ్ ఛార్జీ రూ.93, మొత్తం రూ. 5160 బిల్లులు చేతిలో పెట్టారు. గతంలో సర్దుబాటు ఛార్జీల పేరుతో జనంపై పడేవారు. ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నారు. ఏదో రకంగా భారీలు ఛార్జీలు పెంచి జనం చేతిలో బిల్లులు పెట్టారు. వీటిని చూసిన జనం గగ్గోలు పెడుతున్నారు. ఓవైపు ఎండలతో ఇబ్బందులు పడుతోన్న వారికి విద్యుత్ ఛార్జీలు మరింత సెగలు పుట్టిస్తోంది.

ప్రమాదవశాత్తు కాలువలో పడి

ఇద్దరు బాలికలు మృతి

చింతలపాలెంలో విషాదం

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలం మండలం కనుపూరు కాలువలో మునిగి ఇద్దరు బాలికలు మతి చెందారు. పోలీసుల సమాచారం మేరకు.. మండలంలోని కసుమూరు పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామ సమీపంలోని కనుపూరు కాలువలో దుస్తులు ఉతకాలని కడివేటి లతీషా(14) శేషం అక్షిత (11) మరో ఇద్దరు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలు జారడంతో బాలికలు ఈత రాక నీట మునిగి పోవడం చూసిన మరో ఇద్దరు కేకలు వేశారు. దీంతో వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టారు. బాలికలను గుర్తించి హుటాహుటిన అంబులెన్స్ లో వెంకటాచలం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అతి తక్కువ సమయంలో గుర్తించినప్పటికి ప్రాణాలు కాపాడలేక పోయారు. అప్పటికే ఇద్దరు బాలికలు మతి చెందారు.మతులు కడివేటి పెంచల రత్నం కుమార్తె కడివేటి లతీషా(14) కసుమురు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది, శేషం వెంకయ్య కుమార్తె శేషం అక్షిత (11) 6వ తరగతి చదువుతుంది. దీంతో గ్రామంలో విషాదఛా యలు అలముకున్నాయి. వెంకటాచలం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్షిత(ఫైల్)

లతీషా (ఫైల్)

మృతుల కుటుంబాలకు మంత్రి కాకాణి పరామర్శ

మండలంలోని కసుమూరు పంచాయతీ చింతలపాలెంలో కనుపూరు కాలంలో దుస్తులు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మతి చెందిన బాలికల కుటుంబాలను మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాలువలో మునిగి బాలికలు చనిపోవడం బాధాకం`మన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య, ఎంపిపి మంద కవిత, కసుమూర్ సర్పంచ్ కడివేటి శివ, కోఆప్షన్ సభ్యుడు హుస్సేన్ తదితరులున్నారు.


చిన్నారుల మృతదేహాలను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

రైలు ప్రమాదం బాధాకరం : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు : ఒడిశాలో రైలు ప్రమాద ఘటనపై టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై అప్రమత్తంగా ఉంటూ సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా వైద్యాధికారులను కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో మాతా శిశు మరణాలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఒక సంవత్సరం పైబడిన చిన్నారుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం లేకుండా, వారికి అవసరమైన వైద్య సేవలు సత్వరం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నారులకు సంభవించే శ్వాసకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధులను గుర్తించి క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది సమీపంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి సకాలంలో వైద్య సేవలు అందించాలని, పరిస్థితిని బట్టి ఉన్నత స్థాయి ఆస్పత్రికి పంపించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా వైద్యాధికారి వెంకట ప్రసాద్, డి సి హెచ్ఎస్ రమేష్ నాథ్, ఇమ్యునైజేషన్ అధికారి సెలీనా కుమారి ఉన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు : వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో శనివారం మొత్తం 54 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలుత పుస్తక పఠనం, నీతి కథలు చదివించారు. అనంతరం పిల్లల ఆనందం కోసం వారి కోరిక మేరకు కళ్ళ గంత ఆట ఆడిపించారు. విజేతలకు నేడు బహుమతులు అందజేయనున్నారు. పిల్లల విష యంలో దాతలు ముందుకొచ్చి విజయ్ కుమార్ ఎపిసిపిడిసిఎల్ సిఫ్ట్ ఆపరేటర్ ఎండలో ఆటలతో అలసిపోయిన చిన్నారులకు కూల్‌డ్రింక్స్ అందజేశారు. మరో దాత బడితల బ్రహ్మయ్య పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- గుడ్లూరు : మండలంలోని రాళ్లపాడు గ్రామంలో విద్యుత్ కోత కారణంగా గత పది రోజులుగా అంధకారం నెలకొంది. మండలంలోని దార కాని పాడు విద్యుత్ కేంద్రం నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ లైన్‌లో తరచుగా అంతరాయం కలిగింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. తీవ్రమైన ఎండలు వేడి గాలులు ఒక్క పూత కారణంగా విద్యుత్తు కూడా లేకపోవడంతో ఇంట్లో ఉండలేక బయట తిరగలేక గ్రామస్తుల అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్ సరఫం పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

5 నుంచి 'జగనన్నకు చెబుదాం'..

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, తహశిల్దార్ కెవిబిటి సుందరమ్మ శనివారం తెలిపారు.

'మాలకొండ'లో భక్తుల రద్దీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం శనివారం భక్తులతో రద్దీగా కనిపించింది. వేసవి కావడంతో విద్యార్థులకు సెలవులు ఉన్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివ చ్చారు. క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దేవాలయ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. లైన్లలో వేచి ఉన్నవారికి మజ్జిగ పంపిణీ చేశారు. ప్రధా ద్వారం నుంచి దేవాలయం వరకు ఎండలో కాళ్లు కాలకుండా ఉండేలా మ్యాట్‌లు వేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎస్ఐ మహేంద్ర నాయక్ తెలిపారు. శనివారం ఒక్కరోజే వివిధ రూపాల్లో భక్తుల నుండి రూ. 14,62,397 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు.

ఆలయంలో భక్తులు రద్దీగా ఉన్న దృశ్యం

రెవెన్యూ సమస్యలకు పరిష్కారం : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గం లోని రెవెన్యూ అది.కారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గడప`గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి దష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సమక్షంలో నెల్లూరు ఆర్‌డిఒ మలోల, సర్వేపల్లి నియోజకవర్గం లోని తహశీల్దార్లతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాను పర్యటించానని, ఈ కార్యక్ర మంలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలు అధికంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ రాబోయే నెల రోజుల్లో మంత్రి సూ చనల మేరకు రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాలని తాసిల్దార్లను ఆదేశించారు. నీటి పోరంబోకు భూములలో డొంక పోరంబోకు భూములు, వాగు పోరంబోకు భూములు మినహా యించి మిగిలిన వాటికి ప్రతిపాదనలు పంపాల న్నారు. రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లకు సలహాలిచ్చి జెసి, ఆర్డిఓ ప్రత్యేక దష్టి సారించాలన్నారు.

సమీక్షిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 29వ డివిజన్, గాంధీనగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ వికాస్ మర్మత్ పర్యవేక్షించారు. 29వ డివిజన్ ప్రాంతంలో చెత్త సేకరణ వాహనం ప్రతి రోజు రావడం లేదని, ఈ కారణంగా గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో రహదారులపై చెత్త నిల్వలు భారీగా దర్శనమిస్తున్నాయని ఫిర్యాదు వెల్లువెత్తడంతో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తున్న ఫ్లోర్ పాయింట్లను గుర్తించిన కమిషనర్, బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. ఈ డివిజను పరిధిలో చెత్త సేకరణ వాహనం ప్రతిరోజూ రావడం లేదని, అన్ని వీధుల్లో చెత్త నిల్వలు పేరుకుంటున్నాయని స్థానిక సచివాలయ శానిటేషన్ కార్యదర్శిపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంగళసూత్రం బహూకరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని అత్తింటివారిపాలెం గ్రామంలో శనివారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య దంపతులు సీతమ్మవారికి బంగారు చైనుతో పాటు మంగళ సూత్రాలను బహూకరించారు. వీటిని ఆలయ నిర్వాహకుల ద్వారా అర్చకులు అలంకరింపజేశారు. కంచర్ల రామమ్మ, పున్నమ్మల సంస్మణార్థం వారి వారసులుగా బంగారాన్ని సీతమ్మవారికి మంగళ సూత్రాలుగా మలిచి ప్రదానం చేశారు. సాధారణంగా పూర్వీకుల బంగారాన్ని కీర్తిశేషులైన తర్వాత వారసులు తీసు కుంటారు. అయితే పెద్ద శింగయ్య, పున్నమ్మ దంపతుల సంతతి సంప్రదింపులు జరుపుకొని వారి బంగారాన్ని ఆలయంలో దేవుళ్ళకు అవసరమైన వస్తువులుగా చేయించేందుకు తీసుకున్న నిర్ణయం మేరకు మంగళసూత్రం రూపొందించి సమర్పించినట్లు రామయ్య, ధనలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. నవులూరి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ కార్యక్రమంలో కీర్తిశేషులు కంచర్ల కోటేశ్వరరావు, కుటుంబం సభ్యులు, కంచర్ల నరసింగరావు, కంచర్ల సుధాకర్, శ్రీదేవి దంపతులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

కళ్యాణంలో పాల్గొన్న రామయ్య దంపతులు

యువతి అనుమానాస్పద మృతి కేసులో

లభ్యం కాని వివరాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గుర్తు తెలియని ఓ యువతి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డ ఘటన వెలుగు లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన వెలుగులో కి వచ్చి వారం కావస్తున్నా నేటి కీ ఆ యువతి వివరాలు లభ్యం కాకపోవడం గమనార్హం. తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరు కాలువ గట్టు సమీ పంలో మామిడి చెట్టుకు గుర్తుతెలి ఓ యువతి మతదేహం ఈనెల 29వ తేదీన వేలాడుతూ ఉండటంతో స్థానికు లు పోలీసులకు చేరవేశారు. అప్పటికే మతదేహం ఉబ్బి దూర్వాసన కొడుతున్న తీరు గమనిస్తే సుమారు నాలుగు రో జుల కిందట ఆ యువతి ఆత్మ హత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు అభిప్రాయపడ్డారు. అంటే ఈ యు వతి ఆత్మహత్యకు పాల్పడి దాదాపు రెండు వారాలు కావ స్తోంది. కానీ ఇప్పటి వరకు జి ల్లాలోని ఏ ఒక్క పోలీసు స్టేష న్లో మిస్సింగ్ కేసు నమో దు కాలేదు. దాంతో ఈ యువతి ఏ ప్రాంతానికి చెందినది ? ఆత్మ హత్య చేసు కోవడానికి గల కా రణాలు ఏమిటీ ? అనే వివరాలు ఇప్పటి వరకూ తెలియలేదు. పోలీసులకు ఈ కేసు ఓ సవాలుగా మారింది. పోలీస్ ఉన్నతాధికారులు చొరవ తీసు కొని గుర్తు తెలియని యువతి ఆత్మహత్య మిస్టరీని ఛేదించాల్సి ఉంది.

అర్హులందరికీ యంత్ర పరికరాలు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -వెంకటాచలం

రైతుల పక్షాన నిలబడి, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వ పరిపాలన రాష్ట్ర చరిత్రలో స్వర్ణ యుగమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని చెముడుగుంట జడ్పీ హైస్కూల్లో శనివారం వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లు, హార్వెస్టర్ల మెగా పంపిణీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ శ్రీ ఎం హరినారాయణన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ పార దర్శకంగా, అర్హులైన రైతులందరికీ యంత్ర సేవా పథకం కింద ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు, స్ప్రేయర్లు, డ్రోన్లు, టార్పాలిన్లు వంటి అనేక వ్యవసాయ పరికరాలను పెద్దఎత్తున క్రమం తప్పకుండా ముఖ్యమంత్రి అందజేస్తున్నారని చెప్పారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కోరుకున్న ట్రాక్టర్లను వారికి అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం కింద జిల్లాలో రూ. 18.85 కోట్ల విలువైన 147 ట్రాక్టర్లు, రెండు వరి కోత యంత్రాలు, ఇతర వ్యవసాయ పరికరాలను రూ. 6.57 కోట్ల సబ్సిడీతో రైతు గ్రూపులకు మంత్రి, ఎంపి కలెక్టర్ అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, ఏడీలు అనిత, నర్సోజి రావు, ఎన్ డి సి సి బ్యాంకు సీఈవో శంకర్ బాబు, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, మాజీ జెడ్పిటిసి మండల వెంకట శేషయ్య ఉన్నారు.


జెండా ఊపి ప్రారంభిస్తున్న 'కాకాణి'

కోడూరు బీచ్ ను క్లీన్ చేస్తున్న దృశ్యం

కోడూరు బీచ్ క్లీనింగ్..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు సముద్ర తీరంలో ఎస్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీ శనివారం బీచ్ క్లీనింగ్ ప్రక్రి య చేపట్టింది.రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు స్వచ్ఛ సాగరం, సురక్షిత సాగరంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (గతంలో సెం బ్కార్ప్ ఎనర్జీ ఇండియా లిమి టెడ్) ఆధ్వర్యంలో కోడూరు బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాజశేఖర్ తెలిపారు.ప్లాస్టిక్‌రహిత, వ్యర్థ రహిత తీరం ప్రా ముఖ్యత గురించి బీచ్ సంద ర్శకులకు అవగాహన కల్పించి నట్లు రాజశేఖర్ పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగులు, తమ కు టుంబ సభ్యులతో కలిసి ఎం తో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగస్వాములైన ఎ స్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లి మిటెడ్ కంపెనీ ఉద్యోగులను కంపెనీ సిఇఒ రాఘవ్ త్రివేది ప్రత్యేకంగా అభి.నందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు సిఇఒ రాఘవ్ త్రివేది ధన్యవాదాలు తెలిపారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నెల్లూరు : పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదని జిల్లా వినియోదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని విఆర్ న్యాయ కళాశాలలో జరిగిన విద్యార్థుల అధ్యాపకుల సన్మాన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. న్యాయవాద వత్తి దేశంలో అత్యంత విస్తతమైన వృత్తుల్లో ఒకట న్నారు. న్యాయ పట్టా పొందిన వారికి పలు ఉద్యోగ అవకాశాల గురించి వివరిం చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం, రాజకీయంలో న్యాయ వాదుల పాత్ర కీలకమన్నారు. ప్రిన్సిపల్ జయచంద్రబాబు, ఏ ఓ మధుసూదన్ శర్మ, కార్య నిర్వాహకులు ఎస్.సుప్రజ రాని, వైష్ణవి, ఝాన్సి, దనుష, జయ చంద్ర బాబు, రోధశి, రాజశేఖరరెడ్డి, సుధాకర్, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఉన్నారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

పేదలను గుర్తించి 20 తోపుడు బండ్లను కాకర్ల ట్రస్ట్ అధినేత, టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వింజమూరులోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం అవరణలో లబ్ధిదారులకు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులు సంతోషం చూడాలని వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. లబ్ధిదారులకు రవాణాపరంగా ఛార్జీలు సైతం చెల్లించి తోపుడు బండ్లను వారి ప్రాంతాలకు పంపించే ఏర్పాటు చేశామని ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తెలిపారు. సంజీవని ఆరోగ్య రథం ద్వారా నియోజకవర్గమంతా ఉచిత వైద్యసేవలు అందిస్తూ ఉచిత మందులు సైతం పంపిణీ చేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్‌తో ప్రతిరోజూ సుమారు 500 పైగా పేద ఆకలిని తీరుస్తూ మజ్జిగ చలివేంద్రాలు ద్వారా ప్రతి రోజూ 800మంది దాహార్తి తీర్చగలుగుతున్నామన్నారు. ఇప్పటికే రైతులకు ఉచిత పవర్ స్ప్రేయర్లు, మహిళలకు టైలరింగ్ బ్యూటీషియన్, యువతకు కార్ డ్రైవింగ్ ఉచిత శిక్షణ లాంటి కార్యక్రమాలు నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా తీసుకొని, నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో పార్టీ నాయకులను కలుపుకొని సేవలందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలివిడత మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, త్వరలో ప్రతిగడపకు మేనిఫెస్టోను తీసుకువెళ్లేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామంలో బజ్జా ప్రమీల పక్షవాతంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అదే గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఒంటరిగా జీవిస్తున్న బక్క కొండమ్మకు రూ.5వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో జిల్లా మస్లిం మైనారిటీ సెల్ టిడిపి మాజీ అధ్యక్షులు షేక్ భాజావలి, టిడిపి వింజమూరు మాజీ మండల కన్వీనర్ యస్సం రామచంద్రారెడ్డి, మండల మాజీ ఐటిడిపి కోకన్వీనర్ షేక్ షరీఫ్, దుత్తలూరు మండలంలోని నందిపాడు గ్రామ మాజీ సర్పంచ్ తల్లపనేని మోహన్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనం అవసరం

ప్రజాశక్తి-మర్రిపాడు : వ్యవసాయానికి సంబంధించి పంటలలో కెల్లా విత్తనం కీలకమైందని కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివశ్రీణి అన్నారు. పంట ఉత్పత్తి ఉత్పాదకతలు నాణ్యమైన విత్తనంపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. రైతులు అధిక ఉత్పత్తిని సాధించాలంటే వారికి సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందజేస్తే వ్యవసాయ రంగంలో రాష్ట్రం ముందంజలో ఉంటుందన్నారు. మంచి విత్తనాలు రైతులకు అందించాలంటే చక్కటి ప్రణాళిక అవసరమని తెలిపారు. రైతు సోదరులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

'స్పందన'లో అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి-వింజమూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 5వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ఒకటిన్నర వరకు మండలంలోని సమస్యలు పరిష్కరించేందుకే స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం తహశీల్దార్ శ్యామ్ సుందర్‌రాజ్ తెలిపారు. వివిధరూరు మండల ప్రజలు ఈ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని సమర్పించిన స్పందన అర్జీలపై తగు చర్యలు తీసుకొని ప్రజల సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

ఆక్రమణల తొలగింపు వాయిదా

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట దర్గా సెంటర్ వద్ద 5వ తేదీ జరగాల్సిన సర్వే ప్రక్రియ స్థానిక వ్యాపారస్తులు, గ్రామస్థుల అభ్యర్థన మేరకు ప్రస్తుతానికి ఆక్రమణల తొలగింపు వాయిదా పడిందని, గ్రామస్థులు వ్యాపారస్తులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని కొంత సమయం కావాలని అభ్యర్థించగా అధికారులకు సమయం కేటాయించాలని సూచించారు. ఎఎస్‌పేట గ్రామంలోని నగారా ఖానా వద్ద నుంచి అనకట్టవరకు అలాగే దర్గా మెయిన్ గేటు నుంచి దొరసానమ్మ గేటు వరకు ఈనెల ఐదవ తేదీ సోమవారం జరగాల్సిన సర్వే ప్రక్రియ ప్రస్తుతానికి మరికొంత గడువు ఇప్పించాలని షేక్ జిలానీబాషా ఆధ్వర్యంలో వ్యాపారస్థులు పొనుగోడు గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎకు కలిసి అభ్యర్థించారు. దాంతో స్పందించిన ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి సర్వేను తక్షణమే నిలుపదల చేసి వ్యాపారస్తులు, గ్రామస్థులు సౌకర్యం మేరకు మరింత గడువు పెంచాలని ఎఎస్‌పేట ఎంపిడిఒను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఎఎస్‌పేట గ్రామస్తులు, వ్యాపారస్థులు ఉత్కంఠకు తెరపడింది. ఈ మేరకు ఎఎస్‌పేట గ్రామస్తులు, వ్యాపారస్థులు, వైసిపి నాయకులు తమ సమస్యను విని సానుకూలంగా స్పందించిన విక్రమ్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వ్యాయామంపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తోటల చెరువుపల్లిలో మండల వైద్యాధికారిని ఆయేషా శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీని తన సిబ్బందితో కలిసి నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీలయితే ప్రతి రోజూ గంటపాటు సైకిల్ తొక్కాలన్నారు. చిన్నారులు చిన్నతనం నుంచి వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు చిన్నారులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు సులభతరం

ప్రజాశక్తి-కొడవలూరు : కలెక్టర్ చొరవతో చిన్నారుల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు సులభతరమయ్యాయని కావలి డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని తెలిపారు. మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామసచివాలయంలో చిన్నారుల పుట్టిన తేదీ ధ్రువీకరణ శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన తేదీ గుర్తించి పట్టాలు, ఎంతోమంది చిన్నారులు ధ్రువీకరణ విషయంలో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో 25 వేల మంది దాకా చిన్నారులు పుట్టిన తేదీ సర్టిఫికెట్లు పొందాల్సి ఉందని ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ ధ్రువీకరణ లేని కారణంగా పిల్లల ఆధార్ తీసుకోలేక పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యను కలెక్టర్ తీవ్రంగా పరిగణించి పుట్టిన తేదీ ధ్రువీకరణలు సులభతరంగా చేశారని చెప్పారు. ఆంగన్ వాడి కార్యకర్తలు మహిళా పోలీస్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎఎన్ఎం సమన్వయంతో పుట్టిన తేదీ ధ్రువీకరణలు లేని చిన్నారులను గుర్తించి వారికి ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించి ఉన్నారని తెలిపారు. ఎంపిడిఒ పి.సుబ్రమణ్యం పంచాయతీ కార్యదర్శి జలందర్ సిడిపిఒ ఏఎస్ అరుణ సూపర్వైజర్ టి.నాగభూషణమ్మ, మహిళా పోలీస్ కె.వద్ది, వెల్ఫేర్ ఇంజనీరింగ్ బి. వెంకయ్య, డిజిటల్ అసిస్టెంట్ జి ప్రసాద్, టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల్లో మహిళలు చేరాలి

ప్రజాశక్తి-కోవూరు : అర్హత ఉన్న ప్రతి మహిళా పొదుపు సంఘంలో చేరాలని ఆ కుటుంబం ఆర్థిక భద్రతకు బాటలు వేసుకోవాలని డిఆర్‌డిఎ ఐపిడిపిఎం కామాక్షి కోరారు. మండలంలోని కొత్తూరు కాలనీలో పొదుపు సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుత్తూరు సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా ప్రతి నెలా సమావేశాలు పెట్టుకోవాలన్నారు. పొదుపుకు సంబంధించిన లెక్కలు మీరే సరి చూసుకుని నిర్ధారణ చేయాలన్నారు. బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎసిసి, ఎస్‌టి మహిళలు పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండాలన్నారు. కాలనీ పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం వెంకటస్వామి, సిసీలు, విఒఎలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహకారంతో ఎంపిపి నిధుల నుంచి రూ.15 లక్షలతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మించేందుకు శనివారం పోతిరెడ్డి పాలెం గ్రామంలో శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన నాలుగేళ్ళ కాలంలో అభివృద్ధి దశకు చేరుకొన్నారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామ ప్రజల సౌకర్యం కోసం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, అల్లం రాజా, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-సంగం : పెన్నానది వద్ద ఉన్న ఎసిసి కాలనీలోని సీతారామ చంద్ర స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రతి కుటుంబానికీ 100రోజుల 'ఉపాధి'

ఆత్మకూరు ఉపాధి హామీ సామాజిక తనిఖీల ప్రజా వేదికలో డ్వామా పిడి డి.వెంకట్రావు

రికార్డులు పరిశీలిస్తున్న పిడి వెంకట్రావ్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పిడి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

గ్రామాల్లో వలసలు నివారించి పూర్తిస్థాయి ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి ఏడాదికి 100 రోజులు పని కల్పిస్తున్నట్లు ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పిడి వెంకట్రావు అన్నారు. ఆత్మకూరు మండలంలో 21 పంచాయతీల్లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 634 పనులకు గానూ నిర్వహించిన సామాజిక తనిఖీలపై ప్రజావేదిక శనివారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిడి వెంకట్రావు మాట్లాడుతూ పారదర్శకంగా పనులు నిర్వహించే ఉపాధి సిబ్బంది వ్యవహరించాలన్నారు. ఏడాది కాలానికి మండలంలో కూలీలు వేతనాలు మెటీరియల్ గానూ మొత్తం రూ.4 ,93 ,61 ,49 విలువైన పనులు జరిగాయన్నారు. వీటికి సంబంధించి సామాజిక తనిఖీల్లో వెలువడిన అవకతవకలపై వివరణ చేసినట్లు తెలిపారు. రామస్వామి పల్లి, వడకట్ల, అప్పారావు పాలెం, దేపూర్, గ్రామంలోని పంచాయతీరాజ్ పనులను రూ.266063 ఉపాధి పనులు రూ.2122 లోటుపాట్లను గుర్తించి రికవరీ అందజేస్తున్నట్లు తెలిపారు. నల్లపరెడ్డి పల్లి గ్రామంలో ఓ కుటుంబానికి సంబంధించిన చిన్న పార్టీ వివాదం తలెత్తడంతో ఆయన వారి అడ్డుకుని పిలిచి సర్దుబాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి, ఉపాధి హామీ పథకం డివిజ సురేష్ బాబు, పాలిటీ కంట్రోల్ వేణుగోపాల్, ఆత్మకూరు క్లస్టర్ ఏపి డి శంకరనారాయణ, ఎపిఓఎం సత్యనారాయణ, ఎపిఒ ఎం శిరీష, ఎస్ ఆర్ పి వెంకటయ్య, ఈసీ జానకి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పిడి వెంకట్రావు పరిశీలించారు. శనివారం ఆయన చీకటిగాను, ఊటుకులందులలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి కూలీలు రూ.272 వేతనం పొందేలా రోజువారి కొలతలు ప్రకారం పని చేయాలన్నారు. ప్రతి కుటుంబం పని చేయడం వల్ల వంద రోజుల పనికి రూ.27,200 వేతనం పొందుతారని తెలిపారు. తక్కువ కొలతలతో పని చేస్తే నష్టపోతారన్నారు. ఉదయమే త్వరగా పని ప్రదేశానికి చేరుకొని కొలతలు ప్రకారం పని చేసుకోవాలని కూలీలకు సూచించారు. వికలాంగులకు ఉపాధి పనులు కల్పించాలని, అన్ని గ్రామ పంచాయతీ ఆవాసాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా చేపట్టాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. మండలంలో ఉపాధి కూలీల సంఖ్య 3500 ఉండగా పనికి వెళ్లే కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీల పని దినాలు, కూలీలను అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని, ఎండ తీవ్రత నుండి తప్పించుకోవాలన్నారు. ఆయనవెంట ఎపిఒ సునీల్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న హనుమంతరావు

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లాలో ఫేజ్-2 లో భాగంగా మనబడి నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఎపిడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దరియావలి ప్రాథమిక పాఠశాలలో ఉదయగిరి సీతారాంపురం మండలాలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు ఎంఇఒ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు-నేడు ఎంఇఒలు ఏ విధంగా రాయలి తీసుకోవాలి జాగ్రత్తలు పై అవగాహన కల్పించి అదేవిధంగా పాఠశాలల్లో నాడు-నేడు పనులలో ఉపయోగించే వస్తువులు నాణ్యతతో కూడి ఉండాలన్నారు. ఐదు లోపల నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాలలను మెయింటెనెన్స్ సిద్ధం చేయాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ, ఎపిడబ్ల్యూఐ డిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ శ్యామ్సన్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హుసేని, ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎండ తీవ్రత ఎక్కువగా అవుతున్న నేపథ్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఎల్.ఆర్.పల్లి సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా మే 1వ తేదీ జక్కా వెంకయ్య మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రానికి దగ్గరలో పలు ప్రభుత్వ కార్యాలయాలు తహశీల్దార్, ట్రెజరీ, రిజిస్టర్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, కోర్టు, అగ్రికల్చర్ ఆఫీస్, కార్యాలయాలు ఉండడంతో అక్కడికి వచ్చే అర్జీదారులు పాదాచారులు ప్రతిరోజు 100 మందికి పైగా ఆ చలివేంద్రం దాహార్తి తీరుస్తూ ఉపయోగపడుతుంది. ఎల్ ఆర్ పల్లి సిపిఎం శాఖ మినరల్ వాటర్ ఏర్పాటు చేసి ఎంతోమందికి దాహార్తి తీరుస్తున్న ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వాటర్ తాగిన ప్రతి ఒక్కరూ ఈ చలివేంద్రం ఉండబట్టే తమలాంటి వారికి ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

రైతన్నలకు అండగా వైఎస్ఆర్ యంత్రసేవ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు వారి సాగు ఖర్చుల కోసం రైతు భరోసా అందచేస్తే వ్యవసాయ ఖర్చులు మరింత తగ్గించి వారిని మరింత ప్రోత్సహించి వ్యవసాయం చేసేందుకు వైఎస్ఆర్ యంత్రసేవ పథకం ద్వారా వాహనాలను అందిస్తుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఖరీఫ్ సాగు చేసే రైతన్నలకు రోజుల ముందుగానే వారికి పెట్టుబడి కింద రైతు భరోసా నగదు అందజేశారని, యాంత్రీకరణ సాగు వ్యయం తగ్గించి నికర ఆదాయం పెంచాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

చెరువు మరమ్మతులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని కొమ్మి చెరువు తూము అవుట్వాల్ మరమ్మతులకు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షల చెక్కును ఆ గ్రామానికి చెందిన రైతులకు అందజేశారు. శనివారం వైసిపి నాయకుడు కర్తం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కొన్ని రైతులు ఆయనను కలిసి గ్రామానికి చెందిన చెరువు తూము మరమ్మతులకు గురైందని తెలిపారు. గత కొంతకాలంగా అధికారులను కలిసిన పట్టించుకోవడం లేదని ఈ చెరువు కింద సుమారు 1200 ఎకరాలు సాగులో ఉందని అత్యవసరంగా చెరువు మరమ్మతులు చేయకుంటే ఈ ఏడాది పంట సాగు కష్టమవుతుందన్నారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతో స్పందించిన ఆయన ప్రభుత్వం నుండి నిధులు ఆలస్యంగా వస్తాయని ఈలోగా చెరువు మరమ్మతులను పూర్తి చేయాలని రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు గ్రామస్తులు ఎడ్ల పల్లి రమణయ్య, ఎం వెంకటసుబ్బయ్య, ఎర్రజల మాల్యాద్రి తెలిపారు. ఆర్థిక సాయం చేసిన వేమిరెడ్డికి తన గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలు తెలుపుతున్న ప్రతి రెవెన్యూ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోపు పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌సి బల్లి కళ్యాణ చక్రవర్తి, ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారిలతో కలసి నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రెవెన్యూ సమస్యలు అధికంగా తమ దృష్టికి తీసుకొస్తున్నారని, వీటి పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. సచివాలయ పరిధిలోని విఆర్ఒలు ప్రతి రెవెన్యూ సమస్యను నమోదు చేసే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, 10 రోజుల్లో ఇలా రెవెన్యూ సమస్యలన్నింటినీ నమోదు చేసుకుని జాబితాలను సిద్ధం చేసి అందించాలని

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

వాటిని పరిష్కరించేలా అందరం పని చేద్దామన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అనంతసాగరం, మర్రిపాడు మండలాల్లో పర్యటించారని, పలు సమస్యలను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఉన్నామని, రెవెన్యూ సమస్యల పరంగా కలెక్టర్ తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొమ్మలేరు మీడియం డ్రైన్ వెడల్పు పనుల కోసం శంకరనగరం, మినగల్లు, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు భూములు అందచేశారని, వారికి నష్టపరిహారం అందించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భూమి లేని నిరుపేదలకు అసైన్‌మెంట్ పట్టాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించారని, ఆత్మకూరు నియోజకవర్గం అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ పారదర్శకంగా సాగాలని, అర్హత కలిగి భూమి లేని ప్రతి నిరుపేదకు అసైన్‌మెంట్ ద్వారా భూములను అందించేలా అధికారులు జాబితాలను సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని, ఎవరూ అలసత్వం వహించకుండా, ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిద్దామని ఎంఎల్ఎ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకుర్ ఆర్‌డిఒ కరుణకుమారి, తహసిల్దార్ లక్ష్మీ నరసింహ, తదితరులున్నారు.

రైలు ప్రమాద మృతులకు రెడ్‌క్రాస్ నివాళులు

ప్రజాశక్తి-కావలి

ఒడిస్సా రాష్ట్రం, బాలాసోర్ రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రజలందరూ అండగా ఉండి ధైర్యాన్ని అందించాలని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద రెడ్‌క్రాస్ వాలంటీర్లు, రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డితో పాటు ఆర్‌డిఒ వికె శీనానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైలు ప్రమాదంలో 300 మంది చనిపోవడం, దాదాపు 2వేల మంది గాయపడడం హృదయాన్ని కలచివేసే సంఘటన అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర అధికారగణం, రాష్ట్రానికి చెందిన బాధితుల వివరాలు సేకరించి వారికీ తగు సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్ మాట్లాడుతూ రైలు ప్రమాదం ఇటీవల కాలంలో జరిగిన ఘోర విపత్తు అని అన్నారు. కొవ్వొత్తులతో మృతులకు నివాళు లర్పించడంతో పాటు, గాయ పడిన వారికీ మీకు అండగా మేమున్నా మని సంఘీభావం తెలుపుతున్నామ న్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలతో పాటు శిక్షణ పొందిన రెడ్‌క్రాస్ వాలంటీర్లు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలకు చెందిన జిల్లా ఛైర్మన్లు, వాలం టీర్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు ప్రథమ చికిత్స, అంబులెన్సులతో సేవలందిచడంతో పాటు, ఈ ప్రమాద కారణంగా రైల్వే స్టేషన్‌లో చిక్కుకు పోయిన ప్రయాణికులకు ఆహారం, చిన్నబిడ్డలకు పాలు అందించి, అండగా ఉన్నారన్నారు. బాలసోర్ నుండి చెన్నై గాయపడిన వారిని తీసుకువెళుతున్న రైలు కావలి, బిట్రగుంట స్టేషన్‌లలో ఆగితే తగు సహాయం అందించేందుకు రెడ్‌క్రాస్ వాలంటీర్లను సిద్ధంగా ఉంచామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, ప్రసన్నాంజనేయులు, పార్వతిశంకర్, హనుమ కుమార్, హరినారపరెడ్డి, ప్రణీత్, నారాయణ, మనిష్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నీటిని పొదుపుగా వాడే వాడి భావితరాలకు నీరు అందించాలని గ్రెడ్ సేవాసంస్థ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వి శ్రీహరి తెలిపారు. మిషన్ లైఫ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ బిఎస్ఆర్ ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించారు. మే 18 నుంచి జూన్ 5వ తేదీ వరకు జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ సహకారంతో ఆత్మకూరు పట్టణంలో గ్రెడ్ సేవ సంస్థ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ సేవ్ వాటర్ గ్లోబలైజేషన్ కార్యక్రమాల థీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 మొక్కలు ట్రీ ప్లాంటేషన్ చేపట్టారు. పై కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జిల్లా యూత్ ఆఫీసర్ ఎ.మహేంద్రరెడ్డి, ఆత్మకూర్ డిప్యూటీ రేంజ్ అధికారి పిచ్చిరెడ్డి, ఐటిఐ కాలేజ్ ఫౌండర్ ప్రిన్సిపాల్ బి ప్రకాష్, ఎన్‌జిఒలు, ఆర్‌పిడిఎస్ పెంచల నరసయ్య, షేక్ షబ్బీర్ హాజరయ్యారు. కార్యక్రమంలో సుమారు 70 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్లకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లకు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాలేపాటి సుబ్బా నాయుడు అభినందనలు తెలియజేశారు. టిడిపి కార్యాలయంలో శనివారం పట్టణ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పట్టణ పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్‌ఛార్జులు, వార్డు ఇన్‌ఛార్జులు అందరూ పాల్గొన్నారు. ముందుగా కావలి నియోజకవర్గానికి పరిశీలకులుగా వచ్చిన బొమ్మి సురేంద్రని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. కావలి పట్టణ పార్టీ శ్రేణులకు బొమ్మి సురేంద్రని పేరుపేరునా పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ వంటి అంశాలలో సంపూర్తిగా చేసిన బూత్ కన్వీనర్లను సన్మానించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను గ్రామాలలో ప్రజలు ఉపయోగించుకోవాలని మండల వైద్య అధికారిని ఆయేషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో 104 సేవలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా 42 మంది రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలని తగిన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా మందులు మింగాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాజశేఖర్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

రెజ్లర్ల ఆందోళనకు ప్రజాసంఘాలు మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు

భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసి, పోలీసులు అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలంటూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు జిల్లా ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. మహిళా రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేస్తూ డివైఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ సంఘాలు సంతకాల సేకరణ చేశాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ఒక ఎంపి తమను మానసికంగా హింసకు గురిచేయడమే కాకుండా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారంటూ మహిళా రెజర్లు ఢిల్లీలో గడిచిన నెల రోజులకు పైబడి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. చివరకు మహిళా రెజ్లర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ ప్రతిష్ట కోసం పోరాడి గెలుచుకున్న పతకాలను సైతం గంగానదిలో వేసేందుకు సిద్ధపడ్డారంటే వారు ఎంత మానసిక క్షోభకు గురైయ్యేరో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాల్సి ఉంది. ఇంకా వేదింపులు అధికం కావడంతో అనివార్యమైన పరిస్థితుల్లో జంతర్ మంతర్ వద్ద రెజర్లు ఆందోళనకు దిగితే పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయకపోగా క్రీడాకారులపై లాఠీ ఛార్జీ చేయడం దారుణమన్నారు. 28వ తేదీన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడిందన్నారు. ఈ ఘటనపై అధికారులు చేసిన విచారణకు సంబంధించిన నివేదకను బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెన్నానదీ పరివాహక ప్రాంతంలో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణానికి కాంట్రాక్టర్ తీసిన గుంటల్లో ప్రమాద వశాత్తు పడిపోయిన తమ బిడ్డలను కాపాడేందుకు చేసే ప్రయత్నంలో ఇద్దరు తల్లులు మృత్యువాతపడ్డారు. ఈ ఘటన జిల్లా ప్రజలు మరువక ముందే కనుపూరు కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. వరద నీరు పెన్నా నదికి వదిలిపెట్టి సమయంలో ఆ ప్రాంతం వరద నీటితో నిండిపోయి ప్రజలు నష్టపోతున్నారని, ఆ నష్టాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వంద కోట్ల నిధులతో పెన్నానది రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం పనులు ప్రారంభించిందని పాలకులు ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ పనులు చేసే క్రమంలో ప్రమాదాల నివారణకు ఆ ఆప్రాంతంలో ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు కాంట్రాక్టర్ తీసుకోకపోవడం, పనులు జరుగుతున్న సమయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు వాపోతున్నారు. చిన్నపాటి అభివృద్ధి పనులు ప్రారంభించాలన్నా ప్రభుత్వం టెండర్లు పిలిచిన సమయంలో, పనిచేసే కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్, ఫైనాన్స్ క్లియరెన్స్ తీసుకోవడం ఆనవాయితీ అయితే అందుకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఈ పనులు ప్రారంభించడం కేవలం రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ లబ్ధిపొందేందుకు మాత్రమే ఈ పనులు ప్రారంభించారని పలు రాజకీయ పార్టీల ప్రముఖులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే

వీక్షణం

చెరువుల్లో గ్రావెల్‌ను అక్రమంగా తరలించే క్రమంలో జెసిబిలతో పెద్దపెద్ద గుంతలు తీయ్యడం, ఆ గుంతల్లో నీరు ఉండటం, అవగాహన లేని పిల్లలు ఆ గుంటల్లో దిగడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. పాలకులు తమ జేబులు నింపుకొనేందుకు చేస్తున్న అక్రమాలకు మూల్యంగా ప్రజలు తమ ప్రాణాలను అర్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి ఖమ్మం న్యాయస్థానంలో
ఓ.యస్.నెం. 373/2018

బిట్వీన్ :
పల్లెపు రమణయ్య ... వాది
వర్సెస్
పల్లెపు అచ్చమ్మ మరియు ఇతరులు... ప్రతివాదులు
టు
డిపెండెంట్ నెం.4 : చల్లా రాములమ్మ, భర్త : వెంకటయ్య, 64 సం।।లు, వృత్తి : గృహిణి, ఆర్/ఓ, కోకావారిపాలెం గ్రామం, విజమూరు మండలం, పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిపెండెంట్ నెం.6 : పల్లెపు వెంకట రామరాజు, తండ్రి : నారాయణ, 49 సం।।లు, వృత్తి : వ్యవసాయం, ఆర్/ఓ, కోకవారిపాలెం గ్రామం, వింజమూరు మండలం, పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిపెండెంట్ నెం.8 : పద్మ, భర్త : లేటు తిరుపతయ్య, 42 సం।।లు, వృత్తి : గృహిణి, ఆర్/ఓ, కోకవారిపాలెం గ్రామం, విజమూరు మండలం, పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైన పేర్కొన్న వాది అయిన పల్లెపు రమణయ్య మరియు ప్రతివాదులు 8 మంది పైన పై న్యాయస్థానం నందు తనకు రావలసిన వాటా నిమిత్తం కేసు వేసి వున్నారు. ఇట్టి కేసులో నాల్గవ, ఆరవ, ఎనిమిదవ ప్రతివాదులు అయినటువంటి చల్లా రాములమ్మ, పల్లెపు వెంకట రామరాజు మరియు పద్మ, భర్త: తిరుపతయ్యలు పై కోర్టు నందు తేదీ: 27-6-2023 ఉదయం 10-30 గం.లకు హాజరు కావలసి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా గానీ, లేదా మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షంలో గౌరవ న్యాయస్థానం వారు తీర్మానించగలరు.

(కోర్టువారి అనుమతితో)

టి.శ్యాంబాబు,
కొమరగిరి హనుమంతరావు,
న్యాయవాదులు, ఖమ్మం
సెల్ నెం. : 93999 61278

BEFORE THE HON'BLE A.P.
CO-OPERATIVE TRIBUNAL
VIJAYAWADA
O.P.No.3/2018

Between:
The Registrar of Mutually Aided Cooperative Societies/ The District Cooperative Officer, SPSR Nellore District, Nellore ...Petitioner
And
Gogumalla Dileep Kumar & 9 others ...Respondents

Notice to respondent Nos.2 and 7 to 10

Resp.No.2 S.Thirupataiah, S/o S.Rangaiah, Aged about 58 years, Ex.Secretary, the SBI Empl.MACS Limited Address:D.No.25-2-543, 4th line extension New military colony, Vedayapalem, Nellore

Resp.Nos.7 to 10
H.Ramana Raju @ Ramanaiah S/o.Siddiraju, Hindu, aged about 55 years, Ex.Clerk. the SBI Empl. Mutually Aided Cooperative Credit Society Limited, Address:Xavier Colony, Podalakur Road, Nellore.
Mannem Padmalatha wife of Late M.Vinod Hindu, aged about 57 years, D.No.3-4-182 Lakshmi Puram, Nellore 524002.
Mannem Vijayasai Reddy S/o. Late M.Vinod Hindu, aged about 33 years, D.No.3-4-182 Lakshmi Puram, Nellore 524002.
The SBI Empl.MACS Limited, Rep by its President, D.No.7-675/ Isuka Donka, Back side of Raghava Kalyana Mandapam, Nellore.(This respondent shown as proforma party no claim prayed)

Take notice that the above petitioner/ appeal Filed by the petitioner praying orders against respondents. The same stood posted to 13-06-2023 for your appearance on that day you should attend the Hon'ble Tribunal in person or through an advocate at 10-30 A.M. falling which the matter will be decided in your absence by the Hon'ble Court.

#By order of the Tribunal#

Vijayawada,
02-06-2023

Suragani Vijaya Kumar,
Advocate&Notary
#40-12-8, Flat No.28, Sri Surya Heights,
Patamatalanka, Vijayawada-520010.